# TELUGU COMMUNITY ASSOCIATION

# తెలుగు జనసంఘం

(Formerly Andhra Social & Cultural Organisation)

Established 1974. Charity Registration No: 1115907 Religious Worship No. 77711

Andhra Bhavan, 28 St Mary's Street, Preston, Lancashire, PR1 5LN, UK

Tel No. 01772 798512 website www.venkateswara.co.uk emailaddress: info@venkateswara.co.uk
:

**ఏప్రిల్ 2018 ప్రిస్టన్ తెలుగు జనసంఘం మరియు దేవాలయ వార్తాపత్రిక**

శ్రీరస్తు శుభమస్తు అవిఘ్నమస్తు

శ్రీ మహాగణాదిపతయేనమ:

**శ్రీవెంకటేశ్వర స్వామి వారి కల్యాణోత్సవము .28-04-2018 శనివారము** : స్వస్తిశ్రీ చాంద్రమాన శ్రీ విళంబినామ సంవత్సర వైశాఖ శుద్ధ త్రయోదశి (తాత్కాల చతుర్దశి) అనగా 28వతేదీ శనివారము మన ప్రిస్టన్ లో శ్రీ అలివేలుమంగా పద్మావతీ సమేత శ్రీవెంకటేశర స్వామి వారి కళ్యాణ మహోత్సవము జరుగును ఆసక్తిగల జంటలు మీరు తీసుకురావలసిన పూజాసామాగ్రి పూర్తి వివరాలకు పూజారిగారిని సంప్రదించవలెను . ఈ సామూహిక కళ్యాణంలో పాల్గోనే జంటలకు **టిక్కెట్టు సభ్యులకు కేవలం 15 పౌండ్స్ మాత్రమే** తక్కువ మందికి అవకాశం వున్నందువలన త్వరగా మీ పేర్లు వ్రాయించులోవలెను. Contact numbers landline 01772798512 Mobile 07597021071.

**శ్రీ హనుమత్ జయంతి. 10-5-2018 గురువారము**: స్వస్తిశ్రీ చాంద్రమాన శ్రీ విళంబినామ సంవత్సర వైశాఖ బహుళ దశమి అనగా 10-5-2018 గురువారము శ్రీ హనుమత్ జయంతి సందర్భంగా హనుమంతునికి ప్రత్యేక అభిషేకము మరియి గంధ సింధూరం , పువ్వులు ,తమలపాకులతో పూజలు జరుగును .పూజారిగారు దేవాలయంలోనే ఉండేకారణంగా మీకు వీలైనసమయంలో వచ్చి పూజలు చేయించుకోవచ్చును .

**14-5-2018 మాసశివరాత్రి (వైశాఖమాసం),12-6-2018 మాసశివరాత్రి మంగళవారము (అధిక జ్యేష్టమాసము ), 11-7-2018 మాసశివరాత్రి బుధవారము( నిజ జ్యేష్టమాసము),17-7-2018 మంగళవారము కర్కాటక సంక్రమణం(దక్షణాయణం ప్రారంభం) 23-7-2018 సోమవారము తొలి ఏకాదశి**

**గురుపౌర్ణమి/ వ్యాసపౌర్ణమి. 27-7-2018 శుక్రవారము** స్వస్తిశ్రీ చాంద్రమాన శ్రీ విళంబినామ సంవత్సరఆషాడమాస పౌర్ణిమ గురుపౌర్ణమి వ్యాసపౌర్ణమి సందర్భంగా మనగుడిలో షిరిడీ సాయిబాబా స్వామి వారికి హారతులు పంచామ్రుతములతో అభిషేకము జరుగును. ఆరోజు సంపూర్ణ చంద్రగ్రహణముకావున సాయంత్రం 6 గంటలకు దేవాలయము మూసివేయబడును.దీనికి ముందురోజు గురువారము సాయంత్రం పౌర్ణమి ప్రవేశము కారణంగా ప్రత్యేక హారతి జరుగును. ఈ విషయం భక్తులు గమనించి ఈ అవకాశమును వినియోగించుకోవలెను వివరాలకు పూజారిగారిని సంప్రదించవలెను. 01772798512 Mobile 07597021071.

**మాసశివరాత్రి** 10-8-2018 - **శుక్రవారము** (ఆషాడమాసము)

**శ్రీ వరలక్ష్మీ వ్రతము. 24-8-2018 శుక్రవారము** స్వస్తిశ్రీ చాంద్రమాన శ్రీ విళంబినామ సంవత్సర శ్రీవరలక్ష్మీ వ్రతము శ్రావణ శుక్రవారము శ్రావణ శుద్ధ త్రయోదశి శ్రీ వరలక్ష్మీవ్రతము, కావున ఈరోజున వరలక్ష్మీవ్రతం చేయించుకోవడం వలన స్త్రీలకు సర్వ

సౌభాగ్యములు సంపత్తులు కలుగును. భక్తులు ఇంటివద్ద గానీ మనగుడివద్దగానీ భక్తి శ్రద్ధలతో ఈవ్రతమును ఆచరించి వరలక్ష్మీ దేవి క్రుపకు పాత్రులు కాగలరు .పూజారిగారిని ఇంటికి తీసుకెళ్ళదలచినవారు లేక గుడిలోనే సామూహికంగా చేయించుకోదలచినవారు పూజారిగారిని సంప్రదించవలెను. Landline: 01772798512 Mobile: 07597021071.

**శ్రీ రమాసహిత సత్యన్నారాయణ స్వామివారి వ్రతము. 26-8-2018 ఆదివారము.** స్వస్తిశ్రీ విళంభినామ సంవత్సరశ్రావణశుద్ధ పౌర్ణమి ఆదివారము మన గుడిలో సామూహిక సత్యన్నారాయణ వ్రతము జరుగును. **టిక్కెట్టు కేవలం 10 పౌండ్లు మాత్రమే** ఆసక్తిగలవారు త్వరగా మీ పేర్లు వ్రాఇంచుకోవలెను. వివరాలకు పూజారిగారిని సంప్రదించవలెను. 0177279812 Mobile 07597021071

**జంద్యాల పౌర్ణమి .రాఖీ పండుగ రక్షాబంధన. 26-8-2018 ఆదివారము** స్వస్తిశ్రీ విళంభినామ సంవత్సరశ్రావణ పౌర్ణమి ఈరోజు జంద్యాలు మార్చుకునే సంప్రదాయము మరియు సోదరిలు సోదరునికి రక్షాబందన కట్టడంసాంప్రదాయము.

**శ్రీక్రిష్ణ జన్మాష్టమి. 2-9-2018 ఆదివారము** స్వస్తిశ్రీ విళంభినామ సంవత్సరఆశ్వయుజ బహుళ అష్టమి శ్రీక్రిష్ణ జన్మాష్టమి గోకులాష్టమి అయినది. ఈ సందర్భంగా మనగుడిలో విషేషమైన పూజలు పెరుగుముంత, ఉట్టికొట్టుట ,పిల్లలందరికి ఆటపాటలు వారికి బహుమతులు ఇవ్వడము రకరకాల పిండివంటల విందు జరుగును.భక్తులు ఎవరికి తోచిన శాఖాహార పదార్ధములు వారు తీసుకు రావలెను. సాయంత్రం 5 గంటలనుండి ప్రారంభమగును , వివరాలకు పూజారిగారిని సంప్రదించవలెను Landline: 01772798512 Mobile: 07597021071

**మాసశివరాత్రి:8-9-2018 శనివారము (శ్రావణమాసము)**

**పోలాంభ వ్రతము /పోలాల అమావాస్య .9-9-2018 ఆదివారము :** స్వస్తిశ్రీ విళంభినామ సంవత్సరఅశ్వయుజ అమావాస్య/పోలాల అమావాస్య. ఈరోజు స్త్రీలు కందగౌరిదేవిరూపంలో సంతానాభివ్రుద్ధిని కోరి పోలాంభవ్రతము చేయుట ఆచారము కలదు.వివరములకు పూజారిగారిని సంప్రదించండి.

**శ్రీవినాయకచవితి .13-9-2018 గురువారము.** స్వస్తిశ్రీ విళంభినామ సంవత్సర భాద్రపద శుద్ధ చవితి (వినాయకచవితి) సందర్భంగా వినాయకవ్రతం మనగుడిలో సామూహికంగా చేయబడును. 13-9-2018 గురువారము నుండి 22-9-2018 శనివారము వరకు వినాయకనవరాత్రులు.ఉదయం సాయంత్రం చేయబడును ఎవరైనా భక్తులు వినాయక నవరాత్రుల్లో గణపతి హోమం చేయించుకోదలచినవారు వివరములకు పూజారిగారిని సంప్రదించండి. **ఈ తొమ్మిది రోజులు పూజచేయించుకునే భక్తులకు సభ్యులకు టిక్కట్టుమొత్తం 10 పౌండ్స్ మాత్రమే.**

**ఋషిపంచమి. 14-9-2018 శుక్రవారము** స్వస్తిశ్రీ విళంభినామ సంవత్సర భాద్రపద శుద్ధ **పంచమి ఋషిపంచమికావున స్త్రీల ఋతుసంపర్క దోషములు పోగొట్టడానికి బ్రాహ్మణులకు స్వయంపాకము దక్షిణతాంబూలాలు ఇచ్చుట ఆచారముగా కాగలదు కావున వినియోగించుకోవలెను.**

**ఉండ్రాళ్ళతద్ది. 27-9-2018 గురువారము** స్వస్తిశ్రీ విళంభినామ సంవత్సర భాద్రపద బహుళ తదియ ఉండ్రాళ్ళతద్ది అయినది. ఈరోజున గోవులకు పూజచేసి బ్రాహ్మణులకు స్వయంపాకం దానము చేయుట విశేషము.

**మహాళయ పక్షములుప్రారంభము .25-9-2018 మంగళవారము..** స్వస్తిశ్రీ విళంబినామ సంవత్సర భాద్రపద బహుళ పక్షం అనగా 25-9-018 నుంచి 9-10-2018 వరకు మహాళయపక్షములు కావున వారి వారి పెద్దలకు ఈరోజులలో స్వయంపాకములు పిండ ప్రదానములు దానధర్మములు చేయుట విశేషము .

**మాసశివరాత్రి.7-10-2018 ఆదివారము ( భాద్రపదమాసము**.)

**శ్రీదేవీ శరన్నవరాత్రులు. 10-10-2018 బుదవారము ప్రారంబము.** స్వస్తిశ్రీ విళంబినామ సంవత్సర ఆశ్వయుజ పాడ్యమి అనగా 10-10-2018 బుదవారము నుండి 18-10-2018 గురువారము వరకు ప్రతీరోజు ఉదయం 5 గంటలనుండి సాయంత్రం 10 గంటలవరకు శ్రీ కనకదుర్గమ్మవారికి సహస్రనామ కుంకుమార్చనలు జరుగును.భక్తులు దేవీనవరాత్రులలో పాల్గొనేవారు దేవీ అనుగ్రమునుపొంది ఆయురారోగ్యములు ఐశ్వర్యములు పొందగలరు .ఉద్యోగరిత్యా సమయములేనివారు తమ పేర్లు గోత్రనామములు పూజారిగారికి ఇచ్చి ఈ తొమ్మిది రోజులూ పూజలు చేయించుకోవచ్చును .సభ్యులు **ఈ తొమ్మిదిరోజులకు గుడికి కట్టే టిక్కట్టు మొత్తం 10 పౌండ్లు మాత్రమే**. వివరాలకు పూజారిగారిని సంప్రదించవలెను Landline: 01772798512 Mobile: 07597021071

**అట్లతద్ది .26-10-2018 శుక్రవారము.** (చంద్రోదయ ఉమాగౌరీవ్రతము ) స్వస్తిశ్రీ విళంబినామ సంవత్సర ఆశ్వయుజ బహుళ తదియ **అట్లతద్ధి** శుక్రవారం ఈరోజు ముత్తయిదువులకు వాయనములు ఇచ్చి పూజించి సాయంత్రము వరకు ఉపవాసము ఉండుట ఆచారము.

**నరక చతుర్ధశి 6-11-2018.** మంగళవారము **మాసశివరాత్రి** ఆశ్వయుజమాసము

**దీపావళి 7-11-2018 .బుధవారము** . స్వస్తిశ్రీ విళంబినామ సంవత్సర దీపావళి అయినది.భక్తుల ఉద్యోగ సౌకర్యము పిల్లల బడి శెలవుని ద్రుష్టిలోపెట్టుకుని ఈ దీపావళి పండుగను శనివారము 10-11-2018 సాయంత్రము 6 గంటలనుంచి జరుపుటకు నిర్ణ ఇంచినాము .ముందుగా లక్ష్మీ పూజ నీరాజన మంత్ర పుష్పములు మీరు తెచ్చిన పిండివంటలనివేదన తరువాత భోజనములు తరువాత బాణసంచాలు కాల్చుట జరుగును .భక్తులు బాణసంచాలు పిండివంటలు తీసుకు రావలెను.

**కార్తీకమాసము:** 8-11-2018 గురువారము నుండి 7-12-2018 శుక్రవారమువరకు కార్తీకమాసము . స్వస్తిశ్రీ విళంభినామ సంవత్సరకార్తీకమాస సందర్భంగా ప్రతీరోజు సాయంత్రం 6.గంటలకు మన ఆలయంలో కార్తీక దీపము (నందా దీపము ) వెలిగించబడును . ఈనెలలో ప్రతీ సోమవారము లేక మీరుకోరినరోజున ఈశ్వరునుకి రుద్రాభిషేకము చేయబడును. కావున భక్తులు ఈ అవకాశమును వినియోగించుకోవలెను.

**నాగులచవితి 11-11-2018 ఆదివారము.** స్వస్తిశ్రీ విళంభినామ సంవత్సరకార్తీకమాస శుద్ధ చవితి. ఆదివారము విశేషమైన పర్వదినము కావున శ్రీవల్లీ సుబ్రహ్మణ్యేశ్వరస్వామి వారికి అభిషేకము జరుపబడును కావున భక్తులు ఈ అవకాశమును వినియోగించుకోవలెను.

**శ్రీ రమాసహిత సామూహిక సత్యన్నారాయణస్వామి వ్రతము 18-11-2018 ఆదివారము.** ఈరోజు ఏకాదశి సందర్భంగా సామూహికంగా సత్యన్నారాయణవ్రతము చేయబడును. టిక్కెట్టు కేవలం 10 పౌండ్లు మాత్రమే ఆసక్తిగలవారు త్వరగా మీ పేర్లు వ్రాయించుకోవలెను. వివరాలకు పూజారిగారిని సంప్రదించవలెను. 0177279812 Mobile 07597021071.

**కార్తీకపౌర్ణమి 23-11-2018 శుక్రవారము .** స్వస్తిశ్రీ విళంబినామ సంవత్సరకార్తీకమాస కార్తీకపౌర్ణమి సందర్భంగా మన ఆలయంలో విశేషమైన పూజలు రుద్రాభిషేకము జరుగును భక్తులు ఈ అవకాశమును వినియోగించుకోవలెను.

**మాసశివరాత్రి.** 5-12-2018 బుధవారము( **కార్తీకమాసము** )

**పోలిస్వర్గము 8-12-2018 శనివారము.** స్వస్తిశ్రీ విళంబినామ సంవత్సర కార్తీకమాసం పూర్తయిన మరుసటిరోజు శనివారం పోలి స్వర్గం,కావున కధవిని బ్రాహణులకు స్వయంపాకం ఇవ్వడం ఆచారము కలదు ఈ అవకాశమును వినియోగించుకోవలెను.

**శ్రీ సుబ్రహ్మణ్యేస్వరషష్టి 13-12-2018 గురువారము.** స్వస్తిశ్రీ విళంభినామ సంవత్సర మార్గశిర శుద్ద షష్టి ఈ రోజున శ్రీ సుబ్రహ్మణ్యేస్వరస్వామివారికి ప్రత్యేక అభిషేకము జరుగును దానివలన సర్వదోషాలూ పోయి సంతానము లేనివారికి సంతానము కలుగును.వివాహం కానివారికి వివాహం జరుగును . కల్యాణము చేయించుకోవాలనుకునే భక్తులు ముందుగా పూజారిగారిని సంప్రదించవలెను . 01772798512 Mobile 07597021071

## సభ్యులకు గమనిక:

మీ అందరి ఆదరాభిమానాలతో మన తెలుగు జనసంఘాన్ని మా వొంతు కృషి చేసి నడుపుచున్నాము ఏమైనా పొరపాట్లు జరిగితే పిర్యాదులు మరియు మీ సలహాలను ఈమైలు ద్వారాగానీ వుత్తరంద్వారాగానీ తెలియజేయవలెను.Email address : info@venkateswara.co.uk సభ్యత్వ రుసుము చాలా మంది చెల్లించినారు, మరచిన సభ్యులు అన్యధా భావించక త్వరలో సభ్యత్వరుసుము పూజారిగారికి చెల్లించి రసీదు తీసుకోవలసినదిగా కోరుచున్నాము. మీ అంధరి ధన సహాయంతోనూ సహకారాలతోనూ మాత్రమే ఈ సంఘాన్ని దేవాలయాన్నీ నడుపుచున్నామని మరొక్కసారి గుర్తు చేస్తున్నాము. మీకు న్యూస్ లెటరు ఈమైలుద్వారా అందుకోదలచినవారు దయవుంచి మీ ఈమైలు ఎడ్రసును పంపించవలెను ఈమార్గం ద్వారా సంఘానికి పోస్టల్ చార్జి తగ్గుతుంది మరియు మీరెప్పుడు మీ ఈమైలు తెరచినా మీరు ప్రపంచంలో ఎక్కడవున్నా మీ న్యూస్ మీ ఈమైలులోనే ఉంటుంది. ఈమైలు చూడనివారు తెలియజేయనవసరంలేదు మీకు యదావిదిగా న్యూస్ లెటరు అందజేస్తాము .

ప్రతీనెలా మాసశివరాత్రికి అభిషేకములు చేయించుకునేవారు పూజారిగారిని సంప్రదించవలెను ఆయన మీకు గుర్తు చేస్తారు.ప్రతీ నెలా మూడవ శనివారము 11-30నిముషములకు ప్రత్యేక సుప్రభాతసేవ జరుగును . .ప్రతీ శనివారము సాయంత్రము మన దేవాలయంలో భజన జరుగును ఆసక్తి కలవారు పాల్గొనవచ్చును .

ఇట్లు

కార్యనిర్వాహకవర్గం

## TELUGU COMMUNITY ASSOCIATION

## తెలుగు జనసంఘం

**(Formerly Andhra Social & Cultural Organisation)**

**Established 1974. Charity Registration No: 1115907 Religious Worship No. 77711**

Andhra Bhavan, 28 St Mary's Street, Preston, Lancashire, PR1 5LN, UK

Tel No. 01772 798512 website : Www.venkateswara.co.uk emailaddress:info@venkateswara.co.uk

SRIRASTHU SUBHAMASTHU AVIGNAMASTHU

SRI MAHAGANADHIPATHIYAE NAMAH:

## April 2018 News Letter

**Sri Venkateswara Kalayanam on 28-04-2018 Saturday:** Swasti Sri Chandramana Sri Vilambi Nama Year, Vaisakhamasa Suddha Chaturdasi on 28-4-2018 Saturday Sri Venkateswara Kalayanam. On this day Sri Alivelu Manga, Padmavathi wed Sri Venkateswara Swamy. We have arranged couples to participate in this occasion. We request that any interested members to forward their names in advance to the priest and any Pooja items required contact the priest. There is a fee of £15.00 per couple is applicable. All devotees' who endeavor to perform the Kalayanam contact the priest. For further information contact on: 01772 798512 or Mobile: 07597021071.

**Sri Anjaneya Swamy Jayanthi:** Swasti Sri Chandramana Sri Vilambi Nama Year, Vaisakha Bahula Dasami on 10-5-2018 Thursday Sri Anjaneya Swamy Vari Jayanthi. On the day early morning commences with Swamy Vari Abhishekam, Tamalu Pakulu (Betel Leaf) and Sindhuram puja (Rituals) is performed. We kindly request all the devotees' to attend and participate on this most precious occasion and receive Sri Hanuman blessings.

14-5-2018 MaasaShivaratri (Vaisakhamaasam), 12-6-2018 MaasaShivarari Tuesday (Adhika Jyeshta Maasam), 11-7-2018 MaasaShivaratri Wednesday (Nija Jyeshta Maasam), 17-7-2018 Tuesday Karkataka Sankranam (Dakshinayanam Start), 23-7-2018 Monday Tholi Ekadasi.

**Guru Pournami:** Swasti Sri Chandramana Sri Vilambi Nama Year, Aashada Sudha Pournami 27-7-2018 Friday Guru Pournami. For Sri Shiridi Sai Baba commencing early morning there is Abhishekam and Vibhooti (Chalk) rituals performed. On this day Sampurna Chandragrahanam (full Moon Eclipse) on this evening 6pm onwards Temple will be closed, on the day before, Thursday evening Pournami starts therefore there will be special Aarathi will be given. Any interesting devotees can attend and participate on this day.

10-8-2018 Friday MaasaShivaratri (Aashada Maasam)

**Vara Lakshmi Vratam:** Swasti Sri Chandramana Sri Vilambi Nama Year, Sravana Masa Sudha Dwadasi 24-8-2018 Friday Sri Vara Lakshmi Vratam. This most auspicious occasion especially for ladies, we request that anyone interested in doing this Vratam at the temple or perform at their home, please contact the priest.

**Samoohika Sri Satyanarayana Swamy vratam:** Swasti Sri Chandramana Sri Vilambi Nama Year, Shravana Suda Pournami on 26-8-2018 Sunday, Sri Rama Sahita Veera Venkata Satyarayana Swamy vratam. This vratam will be performed by couples and a fee of £10.00 is applicable. Those of you are interested submit your details in advance booking with Priest. For further information contact on: 01772 798512 or Mobile: 07597021071

**Jandhyala Pournami, Raakhi Panduga** 26-8-2018 Sunday Swasti Sri Chandramana Sri Vilambi Nama Year Shraavana Pournami to celebrate Jandhayala Pournami and Raaksha Bandhan to brothers and sisters.

**Sree Krishna Janmashtami:** Swasti Sri Chandramana Sri Vilambi Nama Year, Sravana Bahula Ashtami Sree Krishna birth falls on 2nd September 2018 Sunday celebration commences at 5pm. There will be kid's musical chairs and breaking Perugu Muntha (Yoghurt Pot) and lots more fun activities. We wish that everyone brings their children and some food would be appreciated and participate this wonderful event and celebrate.

**MaasaShivaratri**: 8-9-2018 Saturday (Sraavana Maasam)

**Polambhavratam:** on 9-9-2018 Amavasya Sunday. This day known as Polaalu Amavasya; on this day taking Kanda (YAM) as Gowari Devi, Lakshmi Devi is worshiped for those who do not have any kids. For further enquiry contact Priest.

**Sri Vinayak Chavithi:** Swasti Sri Chandramana Sri Vilambi Nama Year, BhaadraPada Sudha Chavithi on 13-9-2018 Thursday, on this day fall Hastha Star which is Lord Ganesh born in this Star and becomes most auspicious event in this year. Sri Vinayak Chavithi (Ganesh), from this day onwards starts Sri Ganapathi Navaratrulu for 9 days (until 22-9-2018). There will be every day regular rituals performed on early morning and evening. If anyone interested in regular attendance for the puja can do so; there is fee of £10 for 9 days applicable. If devotees unable to attend but require the puja to be done on you and your family; they can give their details of name and gothram to the priest to perform for 9 days – fee applicable. On the last day Sri Ganapathi Nimajjanam in the river,

**RushiPanchami:** Swasti Sri Chandramana Sri Vilambi Nama Year on 14-9-2018, BhaadraPada Sudha Panchami alias RushiPanchami on the day. For especially females those wish redeem their karmic debts by donating alms to Brahmins, in order to receive blessings of 7 Maha Rushi's.

**Undrallu Taddhi:** Swasti Sri Chandramana Sri Vilambi Nama Year, BhaadraPada Bahula Tadhiya on 27-9-2018 Thursday. For the newly married couples should be fasting all day until evening, thereafter should pray to the Cow and gifts are given to elderly couples. For further information contact the priest.

**DEVI NAVARATRULU:** Swasti Sri Chandramana Sri Vilambi Nama Year Ashvija Sudha Pournami on **10-10-2018** Wednesday onwards DeviNavaratrulu commences. From 10-10-2018 to 18-10-2018 every morning 5.00am to 10am and 4.00pm to 9.00pm everyday Sri Durga Pooja and Kumkum archana performed. We wish all devotees' to taking blessings of Goddess Durga and live in prosperously. Any devotees interested in participating would welcome, if any reasons those who cannot attend; such as work related. They can give their names and gothram name to priest with fee of £10 for duration of nine days. For other requirements please contact Priest at the temple on 01772 798512.

**Attla Thaddhi:** on **26-10-2018 Friday** is Attla Thaddhi, this is mainly celebrated by newly wedded couples, and especially females do Chandrodaya Uma Gouri Varatam, for further information contact priest.

**NarakaChaturdasi** 6-11-2018 Tuesday MaasaShivaratri AshvijaaMaasam.

**Deepavali:** Swasti Sri Chandramana Sri Vilambi Nama Year, Kartika masa on **7-11-2018** Wednesday is Deepavali but this will be celebrated on 10-11-2018 Saturday evening at 6pm there will be Deepalu lights and Lakshmi Devi pooja with neerajanam and mantra pushpalu will be given and thereafter fireworks. All enthusiastic people can bring their own home-made food and fireworks. We eagerly are looking forward for this anticipation.

**Karthika Masam:** Swasti Sri Chandramana Sri Vilambi Nama Year, Karthika Sudha Pounami on **8-11-2018 Thursday to 7-12-2018 Friday**. Starting from Thursday every evening at 6.15pm Aakaasa Deepaardhana and Shiva Abhishekam will be performed, any interested devotees can attend.

**Nagula Chavithi:** Swasti Sri Chandramana Sri Vilambi Nama Year, Karthika Sudha Chavithi on **11-11-2018 Sunday**. On this day there is special pooja performed on god Subrahmanya Swamy. All those devotees interested in attending this occasion please contact priest.

**Samoohika Sri Satyanarayana Swamy vratam:** Swasti Sri Chandramana Sri Vilambi Nama Year, on 28-11-2018 Sunday, Sri Rama Sahita Veera Venkata Satyarayana Swamy vratam. This vratam will be performed by couples and a fee of £10.00 is applicable. Those of you are interested submit your details in advance booking with Priest. For further information contact on: 01772 798512 or Mobile: 07597021071

**Karthika Pournami:** Swasti Sri Chandramana Sri Vilambi Nama Year, Karthika Sudha Pournami on **23-11-2018 Friday.** On evening of this day Deepalu and Shiva pooja is performed. Anyone can attend.

MaasaShivaratri 5-12-2018 Wednesday (Karthika Maasam)

**PoluSwargam:** Swasti Sri Chandramana Sri Vilambi Nama Year, BhaadraPada Amavasya on 8-12-2018 **Saturday**. On this day it is known as PoluSwargam, it is occasion of giving donations. This can be in form of buying vegetables, cookery utensils and donating to priest.

**Sri Subrahmanyam Swamy Sashti:** Swasti Sri Chandramana Sri Vilambi Nama Year, Margasira Sudha Sashti on **13-12-2018 Thursday**. In the morning at 10am Sri Subrahmanyam Swamy Kalyanam performed thereafter neeranjanam and mantra pushpalu given. Anyone interested in performing this Kalyanam please contact priest.

***PUBLIC NOTICE:*** We have regular Suprabhataseva on every 3rd Saturday of the Month at 11.30am, it has been continuing past 3 decades. We have telugu teaching classes Saturday afternoons by Priest but we can only run these classes if parents are interested to bring their children .For all the existing members the Archana ticket is **free**. We have also reduced the payments for big puja's and groups such as Sammohika Venkateswara Kalayanam. Satyannarayanavratam in temple. Every Saturday evening around 7.30 to 8.pm Bhajana will be performed interested people can join.

Priest is always available at the Temple unless he is gone for some other events. Whenever you need the priest for home puja's, marriages, inauguration of new home, or any other events, you can take him by booking in advance with the priest for availability. For further information contact on: 01772 798512 or Mobile: 07597021071

**To all Telugu Community Members: the committee would like to thank everyone for their support throughout many years. We endeavor to accommodate festivals or any other occasions to all Telugu Community peoples. We are extremely happy for your contribution to the community. Some members of the Community haven't paid their yearly membership fee due to their commitments and some of you missed previous yearly membership. We kindly like to remind you to pay yearly membership by June this year. Your membership pays towards priest wages and running the temple. We also like to thank all the volunteers for their efforts and time spent to the community.**

**People who wish to receive their newsletter by email please send your email address to info@venkateswara.co.uk This will be quicker and you can view your mail anywhere plus it saves postage and printing charges for our temple.**

**Any Complaints please write to the committee and post it to Temple address, or email to info@venkateswara.co.uk.Of course if you want any help or discussion or suggestion but confidential matter call Padala Veera Brahma Reddy (President) on 07534477563 (1pm to 6am)**

**Or Satti Lakshmana Reddy (Priest and Building Co-Ordinator) Mobile: 07736776752**

**Your help is everyone's help: Manava Seva Madhava Seva. God Bless you all.**

**Yours Fraternally;**

**Committee**